# రేవంత్ అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్



**హైదరాబాద్ పెన్ పవర్:**సీఎం రేవంత్ రెడ్డిపై మాజీమంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. కేసీఆర్ కు రేవంత్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ 14 ఏళ్లు పోరాడి తెలంగాణ సాధించి రాష్ట్రానికి దశ దిశ చూపారన్నారు. రేవంత్ మాటలతో రాష్ట్ర పరువు పోయిందన్నారు. స్టేషర్ విషయంలో రేవంత్ మాట మార్చారని ఫైర్ అయ్యారు. రేవంత్ బట్టకాల్చి మీద వేస్తున్నారని చెప్పారు. రేవంత్ వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారంటూ ధ్వజమెత్తారు హరీశ్. రేవంత్ ప్రభుత్వం అబద్దాలతో నడుస్తోంది..రేవంత్ అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ గా మారారని మండిపడ్డారు హరీశ్.

- మిగతా 3లో...


# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

సోమవారం | 17 మార్చి 2025 | పేజీలు 8


# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో...

# జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

వివరాలు 2లో..

టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు కాంగ్రెస్ శ్రేణుల నిరసన..



గండిమైసమ్మ చౌరస్తాలో గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో..



దుండిగల్ మండలం గండిమైసమ్మ చౌరస్తాలో గ్రంథాలయ చైర్మన్ ఆధ్వర్యంలో..

- కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమత్‌రెడ్డి సూచనతో..
- నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు కొలను రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో దర్నా..
- గండిమైసమ్మ చౌరస్తాలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆధ్వర్యంలో..
- కొంపల్లి మున్సిపల్ పరిది దూలపల్లిలో ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మార్చి 16:**నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మాజీ మంత్రి బీఆర్ఎస్ నేత జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి పిలుపు మేరకు.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను అవమానించిన జగదీశ్వర్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్పీకర్ పట్ల అవమానకరంగా వ్యవహరించడమే గాక, అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.. బాచుపల్లి చౌరస్తాలో జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దహనం చేశారు.. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించబోయేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమ్మెట నారాయణ, కొలను జీవన్ రెడ్డి, రాజిరెడ్డి, నవీన్, వీరబాబు, నారాయణరెడ్డి, బికెండ్ షా, మల్లికార్జున్, సురేందర్ యాదవ్, విష్ణు, శరత్, మహేందర్, వేణుగోపాల్ రెడ్డి,సంతోష్ రెడ్డి, ఆంజనేయ వర్మ, హర్యానాయక్, మురళి, వెంకటేష్ పటేల్, కమ్మెట జీతయ్య, మౌలీశ్వరరావు, లక్ష్మణ్, ఆదిరెడ్డి, ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# గ్రూప్-1 అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలి



**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రూప్-1 పరీక్షలు, ఫలితాలపై అభ్యర్థులు లేవనెత్తుతున్న అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పేపర్ల మూల్యాకనంలో తెలుగు మీడియం విద్యార్థులకు అన్యాయం జరిగిందని అభ్యర్థులు తన దృష్టికి తెచ్చారని తెలిపారు. ట్రాన్స్‌లేషన్ సమస్య వల్ల ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్లు సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారని, తద్వారా మార్కుల్లో వ్యత్యాసాలు వచ్చాయని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని ఆమె వివరించారు.గ్రూప్-1 పరీక్షల్లో ప్రిలిమ్స్‌కి ఒక హాల్ టికెట్ నంబర్, మెయిన్స్‌కి మరొక హాల్‌టికెట్ నంబర్ కేటాయించడం వల్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ప్రస్తావించారు. ఇటీవల పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో దాదాపు 13వేల మంది

అభ్యర్థుల ఫలితాలు వెల్లడించలేదని, ఏ కారణం చేత 13వేల మందిని ఇన్వాలీడ్‌గా ప్రకటించిందో చెప్పాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు.

గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో 11 విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్సీ కవితను కలిసి చర్చించారు. తాము వ్యక్తపరుస్తున్న అనుమానాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని, శాసనమండలిలో ఈ అంశాన్ని లేవనెత్తాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు.

# పిల్ల కాకులతో నాకెందుకు.. కేసీఆర్‌ను రమ్మను మాట్లాడదాం



తెలంగాణ అప్పులు, అభివృద్ధిపై, రాష్ట్రంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిపై పిల్లకాకులతో కాకు.. డైరెక్ట్ గా కేసీఆర్ తోనే మాట్లాడతానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్టేషన్ ఘన్ పూర్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మాట్లాడిన సీఎం.. మాజీ మంత్రి హరీశ్ రావుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. కేటీఆర్, హరీశ్ రావు పిల్ల కాకులలాగ ఎగసిపడుతున్నారని, వారితో మాట్లాడాల్సిన పనిలేదని అన్నారు.

-3 లో

# ఆర్యవైశ్యులు రాజకీయాల్లో మరింత రాణించాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**భాజపా పుట్టిందే దేశ రాజకీయాల్లో మార్పు కోసమని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ మంత్రి టీజీ వెంకటేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడుతూ.. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మరోమారు దేశానికి అపార చాణుక్యుడిగా అమిత్ షా ఉన్నారని తెలిపారు. నరేంద్ర మోదీ మూడుసార్లు ప్రధాని కావడానికి అన్నితానై వ్యవహరించారన్నారు. దక్షిణ భారతదేశం నుంచి మొదలుకొని ఉత్తర్‌ప్రదేశ్ వరకు రకరకాల పేర్లతో

-3 లో

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో...
# జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



దుండిగల్ మండలం గండిమైసమ్మ చౌరస్తాలో గ్రంధాలయ చైర్మన్ ఆధ్వర్యంలో..

టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు కాంగ్రెస్ శ్రేణుల నిరసన..

గండిమైసమ్మ చౌరస్తాలో గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో..



- కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమత్‌రెడ్డి సూచనతో..
- నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు కొలను రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో దర్నా..
- గండిమైసమ్మ చౌరస్తాలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆధ్వర్యంలో..
- కొంపల్లి మున్సిపల్ పరిది దూలపల్లిలో ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మార్చి 16:**నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మాజీ మంత్రి బీఆర్ఎస్ నేత జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి పిలుపు మేరకు.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను అవమానించిన జగదీశ్వర్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్పీకర్ పట్ల అవమానకరంగా వ్యవహరించడమే గాక, అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.. బాచుపల్లి చౌరస్తాలో జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దహనం చేశారు.. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించబోయేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమ్మెట నారాయణ, కొలను జీవన్ రెడ్డి, రాజిరెడ్డి, నవీన్, వీరబాబు, నారాయణరెడ్డి, బికెండ్ షా, మల్లికార్జున్, సురేందర్ యాదవ్, విష్ణు, శరత్, మహేందర్, వేణుగోపాల్ రెడ్డి,సంతోష్ రెడ్డి, ఆంజనేయ వర్మ, హర్యానాయక్, మురళి, వెంకటేష్ పటేల్, కమ్మెట జీతయ్య, మౌలీశ్వరరావు, లక్ష్మణ్, ఆదిరెడ్డి, ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## గండిమైసమ్మ చౌరస్తాలో..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ చౌరస్తాలో టిపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి అద్వర్యంలో జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను కాల్చారు.. తెలంగాణ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి టిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ గండిమైసమ్మ చౌరస్తాలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, రాము గౌడ్, బొంగునూరి కిశోర్ రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, పరుశురాం గౌడ్, మిద్దెల యాదిరెడ్డి, హన్మంత్ రెడ్డి, కార్యకర్తలు మహిళా నాయకురాలు పాల్గొన్నారు..

## కొంపల్లి మున్సిపల్ పరిధిలో..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ దాల్లపల్లిలో జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు.. టిపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి సూచనలతో, కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ అద్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.. స్పీకర్‌పై అవమానకర, అనుచిత వ్యాఖ్యలను చేసిన మాజీ మంత్రి టిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ దూలపల్లి అంబెడ్కర్ విగ్రహం వద్ద దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొంపల్లి మాజీ సర్పంచ్ జమ్మి దేవేందర్ ,బైరి శివ కుమార్ గౌడ్ ,కందాడి సుదర్శన్ రెడ్డి ,అశోక్ రెడ్డి ,గోపాల్ రెడ్డి ,ప్రసాద్ ,సాయి యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు..



కొంపల్లి మున్సిపల్ దూలపల్లి చౌరస్తాలో బైరి ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో.









బాచుపల్లి చౌరస్తాలో కొలను రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో..

# ఆ క్యాప్సికమ్ టెక్నిక్ ఏదో చెప్పండి.. కేసీఆర్ కు సీఎం రేవంత్ రిక్వెస్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:**స్టేషన్ ఘన్?పూర్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కేసీఆర్–క్యాప్సికమ్ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడి నవ్వులు పూయించారు. “కేసీఆర్ ఫామ్ హౌజ్ లో క్యాప్సికమ్ పండించి లక్షలు సంపాదిస్తున్నారంట.. ఆ టెక్నిక్ ఏదో తెలంగాణ ప్రజలకు చెప్పరా కేసీఆర్ గారు. మీ లక్ష కోట్ల ఆస్తులు ఎట్ల పెరిగినయో చెప్పాలి.. నైపుణ్యం ఏంటో మా నిరుద్యోగులకు చెప్పాలి. మీకు రావడానికి ఇబ్బంది అనిపిస్తే.. విడతల వారిగా వెయ్యి వెయ్యి మందిని ఫామ్ హౌజ్ కు పంపిస్త.. ఆ టెక్నిక్స్ మా నిరుద్యోగులకు చెప్పండి. వాళ్లు కూడా బాగుపడతరు కదా. సంపాదించడం నేర్చుకుంటరు కదా..” అని అన్నారు సీఎం రేవంత్. రూ. 58 లక్షల జీతం తీసుకుని ఫాం హౌజ్ లో పడుకుంటారా, జీతం తీసుకుని ఎందుకు రారని ప్రశ్నిస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, డాక్టర్లు.. ఉద్యోగానికి రాకుండా జీతం తీసుకోవడం ఎక్కడైనా ఉంటుందా..? ఫామ్ హౌజ్ లో పడుకుంటారా జీతం తీసుకుని.. మీ అనుభవం, విజ్ఞానం





ప్రజలకు పంచరా..?” అని ప్రశ్నించారు సీఎం రేవంత్ రెడ్డి. “మీరు ఫామ్ హౌజ్ లు కట్టుకున్నారు.. టీవీలు పేపర్లు పెట్టుకున్నారు.. ఆనాటి ధనిక రాష్ట్రాన్ని.. ఈ నాడు దివాలా తీయించారు.. ఆడబిడ్డల గురించి, ఆర్టీసీ బస్సుల గురించి, సోలార్, పావల వడ్డీ, మహిళా సంఘాల గురించి ఎప్పుడైనా ఆలోచించారా..? ” అని తీవ్రస్థాయిలో మండి పడ్డారు.

“పదేళ్ల పాలనలో ప్రొ.జయశంకర్ సార్ ఊరిని కూ డా పట్టించుకోలేదు.. ఈ ప్రభుత్వం వచ్చినంకనే వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగు రోడ్డు, మామునూరు ఎయిర్ పోర్టు, 800 కోట్ల రూపాయలు స్టేషన్ ఘన్ పూర్ కు ఇవ్వగలిగినం,, 100 పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మించగలుగుతున్నాం” అని చెప్పారు సీఎం రేవంత్ రెడ్డి.

# బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ లో బిగ్ బాస్ విన్నర్.. నెక్ట్ కేస్ రైతు బిడ్డపైనేనా..?





**హైదరాబాద్ పెన్ పవర్:**బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ పై పోలీసులు నిఘా ఉంచారు. దీంతో డబ్బు కోసం బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ పై కేసులు నమోదు చేస్తూ కటకటాల్లోకి నెట్టేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈక్రమంలో ఇప్పటికే ప్రముఖ తెలుగు యూట్యూబర్లైన భయ్యా సన్నీ యాదవ్, హర్ష సాయి తదితరులపై కేసులు నమోదు చేశారు. అయితే ఈ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ విషయంపై సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సీరియస్ గా తీసుకుని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నారు.

సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ పై కేసులు నమోదు చేస్తుండటంతో కొందరు భయపడి తమ పేజీలను డిలీట్ చేస్తున్నారు. ఇంకొందరు తప్పులు ఒప్పుకుని క్షమాపణలు చెబుతూ వీడియోలు చేస్తున్నారు.. అయితే బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ లో ప్రముఖ రియాలిటీ గేమ్ షో అయిన బిగ్ బాస్ టైటిల్ విన్నర్ పల్లవి ప్రశాంత్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో పల్లవి ప్రశాంత్ క్రికెట్ ఓ క్రికెట్ ప్రెడిక్షన్స్ యాప్ ని ప్రమోట్ చేస్తూ వీడియోలు చేశాడు. ఇందుకోసం బెట్టింగ్ యాప్ నిర్వాహకుల నుంచి పెద్ద మొత్తంలోనే రెమ్యునరేషన్ అందుకున్నట్లు సమాచారం. అయితే పల్లవి ప్రశాంత్ చేసిన బెట్టింగ్ యాప్ వీడియోలని టూరిస్ట్ వ్లోగర్ అన్వేష్ తన అధికారిక ఇన్స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశాడు. దీంతో పల్లవి ప్రశాంత్ పై కేసు నమోదు కానున్నట్లు తెలుస్తోంది. అయితే పల్లవి ప్రశాంత్ సోషల్ మీడియాలో “అన్నా.. నేను రైతు బిడ్డని” అంటూ ఎమోషనల్ గా వీడియోలు చేస్తూ పాపులర్ అయ్యాడు. అంతేకాదు సోషల్ మీడియా ఫేమ్ తో ఏకంగా బిగ్ బాస్ షోకి వెళ్లి టైటిల్ కూడా విన్ అయ్యాడు. ప్రస్తుతం పల్లవి ప్రశాంత్ కి సోషల్ మీడియాలో దాదాపుగా 20 లక్షల పై చిలుకు ఫాలోవర్స్ ఉన్నారు.

అన్వేష్ గతంలో టూరిస్ట్ వ్లోగర్ భయ్యా సన్నీ యాదవ్ తో పలుమార్లు బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ గురించి గొడవ పడ్డాడు. ఆ తర్వాత సన్నీ యాదవ్ పై పోలీసులు కేసు నమోదు చేశారు.. మరి ఈసారి ప్రశాంత్ వీడియో షేర్ చెయ్యడంతో నెక్స్ట్ ప్రశాంత్ పై కేసు నమోదు కానుందని పలు వార్తలు వినిపిస్తున్నాయి.

## కట్టలకొద్దీ పాత కరెన్సీ నోట్లు.. గుట్టుగా మార్చే ప్రయత్నం చేశారు.. పోలీసులు ఊరుకుంటారా మరి..!

**హైదరాబాద్ పెన్ పవర్:**అప్పుడెప్పుడో రద్దయిన పాత కరెన్సీ నోట్లను ఇంకా దాచుకున్నారు కొందరు. పాత నోట్లను మార్చుకోండి.. కొత్త నోట్లు తీసుకోండి.. అని ఎన్ని సార్లు ప్రకటనలు చేసినా ఇంకా బయటపడుతున్నాయి. చాలా వరకు బ్యాంకుల్లో పాత నోట్లను మార్చుకున్నారు. అయితే కొందరు బ్లాక్ మనీ కాబట్టి ఇంకా మార్చుకోలేకపోయారో ఏమో తెలియదు కానీ.. ఇప్పుడు ఆ నోట్లను మార్చేందుకు ప్రయత్నిస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. హైదరాబాద్ లో పాత కరెన్సీ నోట్లను మార్చేందుకు ప్రత్నిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు టాస్క్ ఫోర్స్ పోలీసులు. రద్దయిన నోట్లను మార్చేందుకు ప్రయత్నిస్తున్న ముఠాను అరెస్ట్ చేశారు సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ అధికారులు. నిందితుల నుంచి రూ. 55 లక్షల52 వేల పాత కరెన్సీ నోట్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు హుస్సేన్ సహా అంజద్‌ఖాన్, భాస్కర్, షేక్ నజీమాను పోలీసులు అరెస్ట్ చేశారు.

## రేవంత్ అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్

- మొదటి పేజి తరువాయి

ప్రాస కోసం రేవంత్ దివాళా రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ తెలంగాణ జాతిపితగా పేరు సంపాదిస్తే..రేవంత్ బూతుపితగా పేరు తెచ్చుకున్నారని ఫైర్ అయ్యారు హరీశ్ .ఉచితంగా ఎల్ఆర్ఎస్ అమలు చేస్తామన్న ఎన్నికల హామీ ఏమైందని ప్రశ్నించారు హరీశ్. రేవంత్ ఫార్మాసిటీని ఫోర్త్ సిటీగా మార్చారని మండిపడ్డారు.రేవంత్ బీజేపీ మనిషి..మోదీ రేవంత్ ఇద్దరూ దోస్తులేనని విమర్శించారు.గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను బండకేసి కొట్టారు..మేధావులు,గ్రాడ్యుయేట్లు కాంగ్రెస్ వ్యతిరేకతను ఎండగట్టారన్నారు . కేసీఆర్ విజన్ ఉన్న నాయకుడు కాబట్టే కృష్ణాలో 70 శాతం వాటా రావడానికి మార్గం సుగుమైందన్నారు.జగదీష్ రెడ్డి తప్పులేకున్నా సభ నుంచి సస్పెండ్ చేశారని ధ్వజమెత్తారు హరీశ్.

## పిల్ల కాకులతో నాకెందుకు.. కేసీఆర్‌ను రమ్మను మాట్లాడదాం

- మొదటి పేజి తరువాయి

కేసీఆర్ ఎప్పుడు వచ్చినా మాట్లాడేందుకు, ఏ విషయంపై అయినా చర్చకు సద్ధమని సవాల్ విసిరారు. “మీ అల్లడు, కొడుకు పిల్ల కాకులు. వాళ్లేదో అరుస్తుంటరు. కాంగ్రెస్ దెబ్బ ఏంటో మీకు తెలుసు. 2023 డిసెంబర్ లో చూశారు కదా.. అందుకే మీరు రండి కేసీఆర్. మీరెప్పుడొస్తే అప్పుడు చర్చకు నేను సిద్ధం.. ” అని కేసీఆర్ కు సవాల్ విసిరారు సీఎం రేవంత్ రెడ్డి.

కాంగ్రెస్ రాష్ట్రానికి ఏం చేయలేదని హరీశ్ రావు అంటున్నారని, “శ్రీరాంసాగర్ మీతాత గట్టిండా, శ్రీశైలం లో నీటి నిల్వ మీ ముత్తతా చేసిండా” అని ఘాటు ప్రశ్నలు వేశారు. తెలంగాణలో శ్రీశైలం, నాగార్జున సాగర్, నెట్టెంపాడు, జూరాల ఇలా చెప్పుకుంటూ పోతే ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ కట్టినవేనని తెలిపారు.

కానీ బీఆర్ఎస్ కట్టిన ఒకే ఒక్క ప్రాజెక్టు కాళేశ్వరం కూలి పోయిందని, అది కూళేశ్వరం అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. లక్ష కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరం కూలిపోయిందంటే మీకు ప్రశ్నించే అర్హత ఎక్కడిదని అన్నారు.

## ఆర్యవైశ్యులు రాజకీయాల్లో మరింత రాణించాలి

- మొదటి పేజి తరువాయి

పిలవబడే ఆర్యవైశ్యులు.. సామాజిక సేవలో ముందుంటారని పేర్కొన్నారు. ఆర్థికంగా బలంగా ఉండే ఆర్యవైశ్యులు రాజకీయాల్లో మరింత రాణించాలని, దేశాన్ని కాదు ప్రపంచాన్ని నడిపించేది రాజకీయనాయకులేననే విషయాన్ని గ్రహించాలని కోరారు.

## హీరో విశ్వక్సేన్ సోదరి ఇంట్లో భారీ చోరీ.. బంగారం, డబ్బు మాయం...



**హైదరాబాద్ పెన్ పవర్:**సినీ హీరో విశ్వక్సేన్ సోదరి ఇంట్లో భారీ చోరీ జరిగింది. ఫిలింనగర్రోడ్డు నంబర్ –8లోని బిల్డింగ్ థర్డ్ఫ్లోర్లోని ఆమె రూమ్ లోవస్తువులు చిందరవందరగా పడి ఉండడం చూసి ఆందోళన చెందింది. పరిశీలించగా రెండు గోల్డ్ డైమండ్ రింగ్స్ పాటు ఒక హెడ్ఫోన్ కనిపించలేదు. దీంతో విషయాన్నితన తండ్రి రాజుకు చెప్పగా.. ఆయన పీఎస్లో ఫిర్యాదు చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని చేరుకుని క్లూస్ టీం సహాయంతో వేలిముద్రలు సేకరించారు. ఇక్కడి సీసీ ఫుటేజీలను పరిశీలించారు. గుర్తు తెలియని వ్యక్తి బైక్ పై వచ్చి తెల్లవారుజామున ఇంటి ముందు బైక్ పార్కు చేసినట్లుగా గుర్తించారు. సదరు వ్యక్తి గేటు తీసుకుని నేరుగా మూడో అంత స్తుకు వెళ్లి వెనుక డోర్ నుంచి బెడ్రూమ్లోకి వెళ్లి అల్మరాలో నుంచి నగలు దొంగలిం చిన్నట్లుగా గుర్తించారు. చోరీకి గురైన బంగారం విలువ రూ. 2.20 లక్షలు ఉంటుందని తెలుస్తోంది.

## హైదరాబాద్లో ఆర్టీసీ బస్సులో సీటు కోసం కొట్టుకున్న మహిళలు..




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో మహిళలు ఆర్టీసీ బస్సులో సీటు కోసం కొట్టుకున్నారు. ఆది కూడా చెప్పుతో కొట్టుకునే రేంజ్ కి వెళ్ళింది గొడవ. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. వివరాల్లోకి వెళితే... హకీంపేట నుండి రంగారెడ్డి జిల్లాకు బయలుదేరిన బస్సు బొల్లారం దగ్గరకు చేరుకోగానే.. సీటు కోసం ముగ్గురు మహిళల మధ్య గొడవ మొదలైంది. మాటలతో మొదలైన గొడవ చెప్పులతో కొట్టుకునే స్థాయికి వెళ్ళింది. తోటి ప్రయాణికులు సర్ది చెప్పేందుకు ప్రయత్నించినా గొడవ సద్దుమనగలేదు. ఈ వీడియో నెట్టింట వైరల్ అవ్వడంతో.. ఇదంతా ఫ్రీ బస్సు ఎఫెక్ట్ అంటూ కామెంట్ చేస్తున్నారు నెటిజన్స్.తెలంగాణలో బస్సుల్లో మహిళలు గొడవపడటం ఇది కొత్త కాదు.. గతంలో కూడా ఓ మహిళ సీటు కోసం తోటి మహిళలను కొట్టిన వీడియో నెట్టింట వైరల్ అయ్యింది. మరో వీడియోలో సీటు కోసం కొట్టుకుంటున్న మ్హిలాలకు సర్ది చెప్పబోయిన కండక్టర్ ని కొట్టిన ఘటన వైరల్ అయ్యింది. తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం ప్రారంభించిన ఉచిత బస్సు పథకం ఈ రకమైన ఘటనలకు దారి తీయటం ఆందోళనకరం. మహిళల అభ్యున్నతి కోసం రేవంత్ సర్కార్ ఉచిత బస్సు పథకం ప్రారంభిస్తే దాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన మహిళలు ఇలా వీధి కొళాయి దగ్గర పంచాయితీలాగా తయారు చేయడం విచారకరం.

# దుండగులను పట్టించిన ఫోన్ పే.. భూలక్ష్మి ఆలయం యాసిడ్ దాడి ఘటనలో ఇద్దరు అరెస్ట్...



**హైదరాబాద్ పెన్ పవర్:**మార్చి 14న సైదాబాద్ లోని భూలక్ష్మి ఆలయంలో అకౌంటెంట్ పై యాసిడ్ దాడి జరిగిన సంగతి తెలిసిందే.. ఈ ఘటనపై దర్యాప్తు జరిపిన పోలీసులు ఆదివారం ( మార్చి 16 ) ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఈ కేసు దర్యాప్తులో షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి.బాధితుడు నర్సింగ్ రావు ఫిర్యాదు మేరకు ఆరు బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు సుమారు 400 సీసీటీవీ కెమెరాలను సమీక్షించి నిందితుడిని పట్టుకున్నట్లు తెలిపారు. యాసిడ్ దాడి చేసిన నిందితుడిని రాయికోడ్ హరిపుత్ర గా గుర్తించామని తెలిపారు పోలీసులు. దాడికి ముందు నిందితుడు గాంధీభవన్ మెట్రో స్టేషన్లో టోపీ కొన్నాడని.. ఇందుకు ఫోన్ పే ద్వారా డబ్బులు పే చేసినట్లు గుర్తించామని తెలిపారు పోలీసులు. ఆ ట్రాన్సాక్షన్ ద్వారా నిందితుడి ఫోన్ నెంబర్ సేకరించామని.. నిందితుడు హరిపుత్ర ను షేక్పేట్ లోని అతని నివాసంలో అరెస్ట్ చేసినట్లు తెలిపారు పోలీసులు. భూలక్ష్మి ఆలయంలో పనిచేసే పూజారి రాజశేఖర్ శర్మ ఆదేశాల మేరకు తాను యాసిడ్ దాడి చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడని తెలిపారు పోలీసులు. దీంతో రాజశేఖర శర్మనుకూడా అదుపులోకి తీసుకున్నామని తెలిపారు పోలీసులు.

యాసిడ్ దాడి చేయడానికి హరిపుత్రతో రాజశేఖర్ శర్మ రూ. 2 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడని తెలిపారు పోలీసులు. నర్సింగరావు ఆలయంలో రసీదు ఇవ్వకుండా మోసం చేస్తున్నాడని.. గుడికి వచ్చే పిల్లలను దూషిస్తున్నాడని.. దాడికి వివిధ కారణాలను రాజశేఖర్ శర్మ చెబుతున్నాడని అన్నారు పోలీసులు. మార్చి 14న నర్సింగ్ రావు గుడిలో కూర్చుని ఉండగా ముసుగు ధరించిన వ్యక్తి నర్సింగ్ రావు వద్దకు తాను నరేష్ గా పరిచయం చేసుకున్నాడు.అన్నదానం గురించి నర్సింగ్ రావు వద్ద నిందితుడు సమాచారం అడిగి.. అదే సమయంలో అకస్మాత్తుగా హెూలీ శుభాకాంక్షలు అంటూ నర్సింగ్ రావుపై యాసిడ్ దాడి చేసి పారిపోయాడు. ప్రస్తుతం బాదితుడు మలక్పేటలోని యశోద ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు.

# ఏడుగురి మృతదేహాలు దొరకడం ఇక దుర్లభమేనా?




**హైదరాబాద్ పెన్ పవర్:**శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ కు సంబంధించిన సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఏడుగురు కార్మికుల మృతదేహాల కోసం గాలింపు కొనసాగుతుంది. కార్మికులు టన్నెల్ లో ప్రమాదానికి గురై నేటికి ఇరవై మూడో రోజుకు చేరుకున్నా ఏడుగురి జాడ తెలియడం లేదు. కనీసం వారి మృతదేహాలను కనుగొనడం కూడా సాధ్యం కావడం లేదు. ఎటు చూసినా బురద నిండుకుని పోవడంతో దానిని తొలగించడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. మొత్తం పన్నెండు బృందాలు నిరంతరం శ్రమిస్తున్నా ఏ మాత్రం ఫలితం కనిపించడం లేదు.

### నలభై మీటర్ వద్ద...

చివరి నలభై మీటర్లు ప్రమాదకరంగా మారాయి. అక్కడ తవ్వకాలు జరపాలంటే సహాయక బృందాలకు సాధ్యం కావడం లేదు. సహాయక చర్యలు చేపట్టాలంటే వారు రిస్క్ లో పడే ప్రమాదం ఉందని ఉన్నతాధికారులు హెచ్చరించడంతో రోబోలను తెచ్చారు. కేరళ నుంచి ప్రత్యేకించి జాగిలాలను రప్పించారు. అయినా ఇంత వరకూ జాడ తెలియడం లేదు. ఇక టన్నెల్ లో పేరుకుపోయిన బురదను తొలగించేందుకు వ్యాక్యూయ్ ట్యాంక్ ను టన్నెల్ లోకి తీసుకు వచ్చారు. దీని ద్వారా త్వరగా బురదను తొలగించవచ్చని భావిస్తున్నారు. కన్వేయర్ బెల్ట్ పూర్తయినా సహాయక చర్యలు మాత్రం ఊపందుకోలేదు.

### బురద తొలగించేందుకు...

కేరళ శునకాలు గుర్తించిన ప్రాంతాల్లోనే మృతదేహాలు ఉంటాయని సహాయక బృందాలు భావిస్తున్నాయి. అక్కడ పూర్తి స్థాయి తవ్వకాలు చేపట్టాలని నిర్ణయించినా అక్కడ సాధ్యం కావడం లేదు. ర్యాట్ హెూల్ మైనర్స్ కూడా తమ వంత ప్రయత్నం చేస్తున్నా ఫలితం కనిపించడం లేదు. దాదాపు తొమ్మిది మీటర్లు పేరుకుపోయిన బురదను తొలగించాలంటే మనుషుల వల్ల అయ్యే పనికాదు. కేవలం యంత్రాలు మాత్రమే చేయాల్సిన పని అని అధికారులు చెబుతున్నారు. ఆదివారం నుంచి ఈ బురద తొలగించే పనులు మరింత వేగవంతంగా చేస్తామని అధికారులు చెబుతున్నారు. ఇంకెంత కాలం అనేది ఎవరూ చెప్పలేకుండా ఉంది.

# పీఎం సూర్య ఘర్ కావాలా? దరఖాస్తు చేసుకోండిలా




**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన దేశంలోని లక్షలాది కుటుంబాలకు ఉచిత సౌరశక్తిని అందిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద రూఫ్‌టాప్ సోలార్ చొరవగా పేరుగాంచిన ఈ పథకం ఇప్పటివరకు 10 లక్షల ఇళ్లకు సోలార్ ఎనర్జీ అందించింది. కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ నాటికి ఈ సంఖ్యను 20 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2027 మార్చి నాటికి కోటి ఇళ్లకు సౌరశక్తిని సరఫరా చేయాలనే ఉద్దేశంతో ఈ స్కీం ముందుకు సాగుతోంది.

గృహ యజమానులకు సౌర ఫలకాలను అమర్చుకోవడానికి 40% వరకు సబ్సిడీ.

12 ప్రభుత్వ రంగ బ్యాంకులు 6.75% సబ్సిడీ వడ్డీ రేటుతో రూ. 2 లక్షల వరకు పూచీకత్తు లేకుండా రుణాలను అందిస్తున్నాయి.

రూ. 78,000 వరకు సబ్సిడీ లభించనుంది.

సంవత్సరానికి కేవలం 6.75% వడ్డీ రేటుతో రూ. 6 లక్షల వరకు రుణం తీసుకునే ఛాన్స్.

2 లక్షల వరకు రుణాలకు ఎలాంటి ఆదాయ పత్రాలు అవసరం లేదు.

మొత్తం ఖర్చులో 90% వరకు బ్యాంకు ఫైనాన్స్ సదుపాయం లభిస్తుంది.

దరఖాస్తు దారుడు తప్పనిసరిగా భారతీయ పౌరుడై ఉండాలి.

సౌర ఫలకాలను అమర్చడానికి అనువైన పైకప్పు గల ఇంటి యజమానిగా ఉండాలి.

ఇంటికి చెల్లుబాటు అయ్యే విద్యుత్ కనెక్షన్ ఉండాలి.

ఇంతకు ముందు ఎలాంటి ఇతర ప్రభుత్వ సబ్సిడీని పొందకూడదు.

**దరఖాస్తు చేసుకోవడం ఎలా?**

ముందుగా అధికారిక వెబ్‌సైట్ https://pmsuryaghar.gov.in/ ను సందర్శించాలి.

వినియోగదారుల ట్యాబ్‌లో "ఇప్పుడే దరఖాస్తు చేసుకోండి" అనే ఆప్షన్‌ను ఎంచుకోండి (లేదా) "కన్స్యూమర్ లాగిన్" పై క్లిక్ చేయాలి.

మీ మొబైల్ నంబర్‌ను నమోదు చేసి, ఓటీపీ ద్వారా ధృవీకరించండి.

మీ పేరు, రాష్ట్రం, ఇతర వ్యక్తిగత వివరాలను నమోదు చేసి, ఇమెయిల్ ఐడీ ధృవీకరించండి.

మీరు అవసరమైతే విక్రేత ఎంపికకు "అవును" లేదా "కాదు" అనే ఆప్షన్‌ను ఎంచుకోండి.

సోలార్ రూఫ్‌టాప్ కోసం దరఖాస్తు చేసుకోండి' పై క్లిక్ చేసి, మీ రాష్ట్రం, జిల్లా డిస్కామ్ వంటి ఇతర వివరాలను నమోదు చేయండి.

సాధ్యాసాధ్య అంగీకారాన్ని పొందిన తర్వాత, విక్రేతను ఎంపిక చేసుకుని మీ బ్యాంక్ వివరాలను సమర్పించండి.

ఆపై మీ సబ్సిడీ మంజూరైన తర్వాత సోలార్ ప్లాంట్‌ను అమర్చుకోవచ్చు

# డీకే అరుణ ఇంట్లోకి అర్ధరాత్రి అగంతకుడు.. ఏం జరిగిందో మొత్తం చెప్పేసిన పని మనిషి..



**హైదరాబాద్ పెన్ పవర్:** బీజేపీ ఎంపీ డీకే అరుణ ఇంట్లో అర్ధరాత్రి అగంతకుడు చొరబడిన ఘటన కలకలం రేపింది. జూబ్లీహిల్స్?లోని డీకే అరుణ నివాసంలోకి ముసుగు గ్లౌజులు ధరించి దుండగుడు ఇంట్లోకి ప్రవేశించాడు. అనంతరం, ఇంట్లో కిచెన్, హాల్ సీసీ కెమెరాలు ఆఫ్ చేశాడు. గంటన్నర పాటు ఇంట్లో తిరిగాడు. అయితే, దుండగుడు వచ్చిన సమయంలో డీకే అరుణ ఇంట్లో లేకపోవడంతో ప్రమాదం తప్పింది. జూబ్లీహిల్స్ పోలీసులకు డీకే అరుణ సిబ్బంది ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మరోవైపు, అగంతకుడు తన ఇంట్లోకి చొరబడిన ఘటనపై డీకే అరుణ స్పందించారు. తనకు భద్రత పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ ఘటనపై డీకే అరుణ ఇంట్లో పనిచేస్తున్న లక్ష్మణ్ ఏమన్నాడంటే..

నిన్న రాత్రి మేము 5 గురు పని మనుషులం ఇక్కడే ఉన్నాం

3:57%ఖుఎ% గంటలకు దుండగుడు ఎంటర్ అయ్యాడు

ఉదయం 5 గంటల వరకు ఇంట్లోనే ఉన్నాడు

ఇంట్లో మేడం బెడ్ రూం వరకు వెళ్ళాడు.. లాక్ వేయడంతో తిరిగి వెళ్ళాడు

సీఎం రేవంత్ ఇంటి దగ్గరలో మేడం ఇల్లు ఉన్నా ఇలా జరగడం భయంగా ఉంది

ఏ ఒక్క వస్తువు తీసుకెళ్ళలేదు.. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాం

పోలీసులు కొన్ని ఆధారాలు సేకరించి తీసుకెళ్లారు

డీకే అరుణ మేడం నివాసానికి దాదాపు 20 సీసీ కెమెరాలు ఉన్నాయి

మూడు కెమెరాలను అగంతకుడు ఆఫ్ చేశాడు.. ఒకదాని వైర్ కట్ చేశాడు

పూజ గదిలోకి వెళ్ళాడు.. గది మొత్తం తిరిగాడు

మాస్క్ ధరించి లోనికి ప్రవేశించాడు

పోలీసులు డాగ్ స్క్వాడ్ బృందాలతో పరిశీలించారు

### ఆ యాడ్స్ తొలగించేలా చూడాలంటూ

# సజ్జనార్ కు నెటిజన్ల విజ్ఞప్తి




**హైదరాబాద్ పెన్ పవర్:**మధ్యతరగతి కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెడుతున్న, ఆత్మహత్యలకు కారణమవుతున్న బెట్టింగ్ యాప్ లపై ఐపీఎస్ అధికారి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్విట్టర్ వార్ చేస్తున్న విషయం తెలిసిందే. బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న పలువురు సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లపై సజ్జనార్ మండిపడుతూ ట్వీట్లు పెట్టడంతో పోలీసులు స్పందించి పలువురిని అరెస్టు చేయడం జరిగింది. ట్విట్టర్ ద్వారా ఈ ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ల మోసాలపై సజ్జనార్ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. బెట్టింగ్ ఆడి అప్పులపాలు కావొద్దని, జీవితాలను ఆగం చేసుకోవద్దని చెబుతున్నారు. ఈ క్రమంలోనే సజ్జనార్ కు నెటిజన్లు కీలక విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రోలో ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ల ప్రకటనలు తొలగించేలా చూడాలని కోరారు. 'ఎందరినో బలి తీసుకొని, ఎన్నో కుటుంబాలను ఆగం చేసిన ఈ బెట్టింగ్ మహమ్మారిపై, వాటిని ప్రమోట్ చేస్తున్న ఇన్ ఫ్లూయెన్సర్లపై చేస్తున్న పోరాటానికి మీకు ధన్యవాదాలు సార్. ఒకవైపు మీరు ఈ మాఫియాపై యుద్ధం చేస్తుంటే, మరోవైపు మన హైదరాబాద్ మెట్రోలో ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ల ప్రకటనలు ఇలా కనిపిస్తున్నాయి. ఇలాంటి ప్రకటనలకు హైదరాబాద్ మెట్రో ఎలా అనుమతిచ్చింది? దయచేసి దీనిపై చర్యలు తీసుకోగలరు' అంటూ తరుణ్ రెడ్డి అనే యూజర్ ట్విట్టర్ ద్వారా సజ్జనార్ కు విజ్ఞప్తి చేశారు.

# అలర్ట్.. మరో నాలుగు రోజులు అవసరమైతేనే బయటకు రండి

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో రోజురోజుకు ఎండలు మండుతున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాలకు అలెర్ట్స్ జారీ చేసింది వాతావరణ శాఖ. అధిక ఉష్ణోగ్రతలతో పాటు వడ గాలులు వీచే అవకాశం ఉందని పలు జిల్లాలకు హెచ్చరికలు జారీచేసింది. మార్చి 16 నుంచి వచ్చే మూడు రోజుల పాటు ఎండలు మరింత పెరగనున్నాయని తెలిపింది. మార్చి 20 వరకు ఎండల తీవ్రతతో పాటు రాష్ట్రంలో అక్కడక్కడ వడ గాలులు వీచే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలో ఎఫెక్ట్ అధికంగా ఉండే అవకాశం ఉంది. ఈ రోజు అదిలాబాద్, కొమురం భీమా అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ ,జగిత్యాల రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలతో పాటు అక్కడ వడగాలులు వీచే అవకాశం ఉంది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది వాతావరణ శాఖ. మధ్యాహ్నం 11 గంటల నుంచి మూడున్నర గంటల మధ్య అవసరముంటేనే బయటకు రావలని సూచించింది. మార్చి 15న తెలంగాణలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కొమరం భీం జిల్లాలో 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది. అదిలాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల వనపర్తి, నాగర్ కర్నూల్, జగిత్యాల , సిద్దిపేట జిల్లాలో 41 డిగ్రీల పైనే గరిష్ట ఉష్ణోగ్రత నమోదయ్యింది. మిగతా అన్ని జిల్లాలో దాదాపు 39 నుంచి 40 డిగ్రీల మధ్యన నమోదయ్యాయి. హైదరాబాద్లో మార్చి 15న 39.6 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి..

# జయకేతనం పెట్టిన చిచ్చు.. సోషల్ మీడియా వేదికగా ఫైటింగ్




**హైదరాబాద్ పెన్ పవర్:**జనసేన ఆవిర్భావ దినోత్సవం నాడు పిఠాపురంలో జరిగిన సమావేశం తర్వాత రాష్ట్రంలో కూటమిలోని ప్రధాన పార్టీలైన టీడీపీ, జనసేన క్యాడర్ మధ్య గ్యాప్ పెరిగింది. పిఠాపురం వేదికగా చేసిన వ్యాఖ్యలు రెండుపార్టీల క్యాడర్ సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకునే పరిస్థితి ఏర్పడింది. పార్టీ అగ్రనేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ మధ్య కెమెస్ట్రీ బాగానే ఉన్నప్పటికీ క్యాడర్ మాత్రం పూర్తిగా ఈ సభ తర్వాత విడిపోయినట్లే కనిపిస్తుందని సోషల్ మీడియాలో పోస్టింగ్ లు చూస్తుంటే అర్థమవుతుంది. ఇద్దరు ఒకరిపై ఒకరు నెపం వేసుకుంటూ ఎవరి వల్ల గెలుపు అనే అంశంపై తమకు తోచినట్లు పెడుతున్న కామెంట్స్ కాక రేపుతున్నాయి.

**తెలుగు తమ్ముళ్ల గుర్రు...**

జయకేతనం సభలో పవన్ కల్యాణ్ తో పాటు నాగబాబు చేసిన వ్యాఖ్యలు ఉష్ణోగ్రతల కంటే గరిష్టంగా హీట్ ను రెండు పార్టీలలో పుట్టించిందనే చెప్పాలి. నాలుగు దశాబ్దాల చరిత్ర ఉన్న తెలుగుదేశాన్ని తానే నిలబెట్టానని పవన్ కళ్యాణ్ అన్న కామెంట్లు, వర్మను ఉద్దేశించి నాగబాబు పరోక్షంగానే చేసిన కామెంట్ల పైనే ఇప్పుడు సోషల్ మీడియాలో తమ్ముళ్లు బాధపడిపోతున్నారు. తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నలభై ఏళ్ల చరిత్ర ఉన్న పార్టీని ఒకరు నిలబెట్టేదేంటని ప్రశ్నిస్తున్నారు. తమకు 175 నియోజకవర్గాల్లో ఓటు బ్యాంకు, క్యాడర్ బలంగా ఉందని, జనసేన ఎన్ని నియోజకవర్గాల్లో బలంగా ఉందో చెప్పాలంటూ నిలదీస్తున్నారు. ఈ విషయాలు తెలియకుండా మాట్లాడితే ఊరుకోబోమంటూ ఒకరకంగా వార్నింగ్ లు ఇచ్చినట్లే వారి కామెంట్స్ కనపడుతున్నాయి.

**జనసేన క్యాడర్ ధీటైన సమాధానం...**

జనసేన క్యాడర్ కూడా ధీటుగానే సమాధానం ఇస్తుంది. నిజానికి జైల్లో ఉన్న చంద్రబాబును పవన్ కల్యాణ్ పరామర్శించడం దగ్గర నుంచి కూటమి ఏర్పాటు వరకూ ఆయన చేసిన కృషిని మరిచిపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. కష్టకాలంలో ఉన్న టీడీపీని పవన్ కల్యాణ్ ఆదుకున్న విషయాన్ని ఎవరైనా ఒప్పుకుని తీరాల్సిందేనని, ఆయన చేసిన వ్యాఖ్యల్లో తప్పేముందని నిలదీస్తున్నారు. తాము కష్టపడి పనిచేయడం, తక్కువ సీట్లకే పోటీ చేయడం, ఉభయ గోదావరి జిల్లాల్లో తమకు పట్టున్నా ఓటు చీలకుండా కూటమి గెలుపునకు కారణం ఎవరనివారు సోషల్ మీడియా వేదికగా అంటున్నారు. దీంతో .. కూటమి మధ్య అగాధం ఏర్పడుతుందనే ఆందోళన ఇరు పార్టీల నేతల్లో కనిపిస్తుంది.

# నిర్ణయంలో మార్పు.. ముహూర్తం ఫిక్స్ అయిందట




**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బీఆర్ఎస్ పేరును మార్చేందుకు పార్టీ అధినేత కేసీఆర్ సిద్ధమయినట్లు తెలిసింది. బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఈ ప్రకటన చేయనున్నారని సమాచారం. వరంగల్ లో తిరిగి తెలంగాణ రాష్ట్ర సమితిగా ప్రకటించనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఏప్రిల్ 27వ తేదీన రజతోత్సవ వేడుకలు వరంగల్ వేదికగా జరగనున్నాయి. ఈ సభకు దాదాపు ఐదు నుంచి ఆరు లక్షల మంది కార్యకర్తలను సమీకరించాలని నిర్ణయించారు. ఈ సభలోనే బీఆర్ఎస్ నుంచి తిరిగి టీఆర్ఎస్ గా మారుతుందని ముఖ్య నేతలు చెబుతున్నారు. ఈ మేరకు కేసీఆర్ ముఖ్యనేతలతో జరిగిన సమావేశంలో తన అభిప్రాయాన్ని కూడా వెల్లడించినట్లు తెలిసింది. నేతల డిమాండ్ కూడా అదే కావడంతో దీనికి ఇక తిరుగుండదని భావిస్తున్నారు.

**ఇరవై ఐదో ఏట అడుగు...**

2001 ఏప్రిల్ 27వ తేదీన తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడింది. అంటే ఈ ఏడాది ఏప్రిల్ 27వ తేదీ నాటికి ఇరవై ఐదో ఏట అడుగుపెడుతుంది. ఈ ఇరవై ఐదేళ్ల కాలంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంది. 2001 నుంచి 2014 వరకూ అనేక ఎన్నికల్లో వివిధ పార్టీలతో పొత్తు పెట్టుకుని చట్ట సభల్లో చోటు దక్కించుకున్న నాటి టీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీగా ఆవిర్భవించినప్పటికీ రాజకీయ పోరాటంతోనే సాధ్యమని కేసీఆర్ బలంగా నమ్మారు. రాజకీయ పోరాటాలతో పాటు లాబీయింగ్ అవసరమని భావించి ఎప్పటికప్పుడు రాజీనామాలు చేస్తూ ఉప ఎన్నికల్లో తిరిగి విజయం సాధిస్తూ తెలంగాణ సెంటిమెంట్ ను ప్రజల్లో బలంగా నింపగలిగారు. అలా దాదాపు పదమూడేళ్ల పోరాటంలో కేసీఆర్ రక్తం చిందించకుండా రాష్ట్రాన్నిసాధించగలిగారు.

**సెంటిమెంట్ ను...**

ఇదే సమయంలో తెలంగాణ జేఏసీని ఏర్పాటు చేసి ఉద్యమ కార్యాచరణను రూపొందించడమే కాకుండా అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేయడంలో కూడా కేసీఆర్ సక్సెస్ అయ్యారు. తెలంగాణలో అందరి నోట ఏకైక నినాదం ప్రత్యేక రాష్ట్రం. ఈ నినాదాన్ని అందుకుని కేసీఆర్ ఆమరణదీక్ష చేయడంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చింది. ఇలా టీఆర్ఎస్ ఉద్యమ పార్టీగా వచ్చినా తర్వాత జనం గుండెల్లో గూడుకట్టుకున్న సెంటిమెంట్ తో 2014, 2018 ఎన్నికల్లో వరసగా రెండుసార్లు అధికారంలోకి రాగలిగింది. అయితే రెండు సార్లు అధికారంలోకి రావడంతో కేసీఆర్ ఫోకస్ జాతీయ రాజకీయాలపై పడింది. ఆయన ఢిల్లీని శాసించాలనుకున్నారు.

**2023 ఎన్నికలకు ముందు...**

అదే రాష్ట్రంలో పార్టీ పాలిట శాపంగా మారిందంటారు. 2023 ఎన్నికలకు ముందు అంటే 2022 డిసెంబరు 9న తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మారుస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో గెలవాలని, మహారాష్ట్ర,ఒడిశా, ఏపీలలో సీట్లు సాధించాలనుకున్న గులాబీ బాస్ కు 2023 ఎన్నికల్లో ప్రజలు ఝలక్ ఇచ్చారు. దీంతో నేతలు కూడా ఎక్కువ మంది టీఆర్ఎస్ ను ఇంటి పార్టీగా భావించారని, బీఆర్ఎస్ వల్లనే ఓటమి చెందామని పలువురు నేతలు బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది ఏప్రిల్ 27వ తేదీన వరంగల్ లో జరిగే బహిరంగ సభలో తిరిగి బీఆర్ఎస్ ను టీఆర్ఎస్ గా మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.


# ప్రధాన మైన పోస్టుల దక్కాలంటే పది సూత్రాలు .. ఇవేనట

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలుగుదేశం పార్టీ నామినేటెడ్ పోస్టు భర్తీ విషయంలో కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది కావస్తుండటంతో దిగువ స్థాయి నేతలు నామినేటెడ్ పదవుల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాము పడిన కష్టానికి ఈసారైనా ప్రయోజనం ఉంటుందని భావిస్తున్నారు. ఇటు కూటమిలోని అన్ని పార్టీలూ నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. ఇప్పటికే ఎమ్మెల్యేల నుంచి ముఖ్య నేతలు, కార్యకర్తల పేర్లను పంపాలని చంద్రబాబు నాయుడు సూచించడంతో వారు ఇప్పటికే అన్ని నియోజకవర్గాల నుంచి పేర్లు అయితే వచ్చాయి. పోటీ మాత్రం తీవ్రంగా ఉంది. ఎవరిని ఎంపిక చేయాలన్న దానిపై ఇంకా కసరత్తు కొనసాగుతుంది.

**ముఖ్యమైన నేతలకు...**

నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో చంద్రబాబు అనేక సూత్రాలను పాటిస్తున్నారు. ప్రాంతాలు, కులాలు, పార్టీల వారీగా పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ముఖ్యమైన, ప్రాధాన్యత కలిగిన పోస్టులకు గత ఎన్నికల్లో సీట్లు దక్కని వారి పేర్లను కూడా పరిశీలిస్తున్నారు. వారిని కొంత కాలం నామినేటెడ్ పదవుల్లో ఉంచితే కొంతలో కొంత ఎమ్మెల్సీ, రాజ్యసభ ఎన్నికల్లో పోటీ తగ్గుతుందని భావిస్తున్నారు. అందుకే మాజీ ఎమ్మెల్యేలను, గత ఎన్నికల్లో టిక్కెట్ రాని వారికి ముఖ్యమైన పోస్టుల్లో నియమించాలన్న ప్రతిపాదన ఒకటి ఆయన సీరియస్ గానే పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఇందుకోసం కొన్ని ముఖ్యమైన నేతలకు ఇప్పటికే ఫోన్లు చేసి సమాచారం అందించి వారి అభిప్రాయాలను కూడా తీసుకున్నట్లు చెబుతున్నారు.

**ప్రధాన దేవాలయాల్లో...**




ముఖ్యంగా ప్రధాన దేవాలయాల్లో బాగా కష్టపడి పనిచేసిన నేతలకు, కార్యకర్తలకు ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో పాలకమండలిని భర్తీ చేసే ఉద్దేశ్యంతో ఉన్న ఆయన ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులకు ముఖ్యమైన నేతలకు ఇవ్వాలని భావిస్తున్నారు. పోస్టులు తక్కువ, పేర్లు ఎక్కువగా ఉండటంతో మొదటి రెండు జాబితాల్లో రాని వారికి మలి జాబితాలో చోటు కల్పించాలని చూస్తున్నారు. ఎమ్మెల్యేల ప్రతిపాదనలతో పాటు తాను సొంతంగా నియోజకవర్గాల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని ఆయన పేర్లను ఖరారు చేస్తుండటంతో పాటు లోకేశ్ సూచించిన వారికి కూడా కొంత ప్రాధాన్యత దక్కే అవకాశాలున్నాయి. దీంతో తమ్ముళ్లలో టెన్షన్ నెలకొంది. తమకు ఈసారైనా పదవులు వస్తాయా? రావా? అన్న దానిపై ఆందోళనలో ఉన్నారు.

# ఆరెంజ్ అలెర్ట్.. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని వార్నింగ్

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం ఎనిమిది గంటల నుంచే ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. అత్యధిక ఉష్ణోగ్రతలకు తోడు వేసవి గాలుల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు బయటకు వచ్చేందుకే జంకు పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ఒక్కసారిగా భానుడి ప్రతాపం చూపిస్తున్నాడు. వాతావరణ శాఖ అధికారులు అనేక ప్రాంతాల్లో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు.




**డీహైడ్రేషన్ కు లోను కాకుండా...**

ఏపీ, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఆరెంజ్ అలెర్ట్ జారీ అయిందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరిస్తున్నారు. అత్యవసర పనులుంటే ఉదయం, సాయంత్ర వేళల్లో మాత్రమే చూసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక రోగులు, వయోవృద్ధులు, చిన్నారులు బయటకు రాకుండా ఇంట్లోనే ఉండటం మేలని సూచిస్తున్నారు. శరీరం డీ హైడ్రేషన్ కు గురి కాకుండా రోజుకు నాలుగు నుంచి ఐదు లీటర్ల నీరు తాగాలని వైద్యులు చెబుతున్నారు.

**నలభై డిగ్రీలు దాటి...**

వాతావరణ శాఖ అధికారుల అలెర్ట్ ప్రకారం ఇప్పటికే పలు ప్రాంతాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటాయి. తెలంగాణలోని నల్లగొండ, ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని చెబుతున్నారు. అదే ఆంధ్రప్రదేశ్ లో గుంటూరు, కృష్ణా, ప్రకాశం, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ప్రకాశం జిల్లా దోర్నాలలో అత్యధికంగా 42.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మార్కాపురం మండలం తిమ్మాయపాలెంలో 42.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. సాధారణ ఉష్ణోగ్రతలు కంటే నాలుగు నుంచి ఐదు డిగ్రీల ఉష్ణోగ్రతలు రానున్న రెండు మూడు రోజుల్లో నమోదవుతాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు.

# 37 కేజీల డ్రగ్స్.. ఎంతో తెలుసా..? రూ.75 కోట్లు.. ఈ ఇద్దరమ్మాయిలు మాములోళ్లు కాదు..!



**హైదరాబాద్ పెన్ పవర్:** బెంగళూరు విమానాశ్రయంలో ఇద్దరు నైజీరియన్ మహిళలను పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. ఆ ఇద్దరు యువతుల వద్ద నుంచి 37 కేజీల డ్రగ్స్?ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్స్ విలువ 75 కోట్ల రూపాయలని పోలీసులు చెప్పారు. కర్ణాటకలో ఇప్పటిదాకా వెలుగుచూసిన డ్రగ్స్ రాకెట్స్?లో ఇదే అతి పెద్ద వ్యవహారం కావడం గమనార్హం. ఆ ఇద్దరు యువతులను నైజీరియాకు చెందిన బంబా ఫ్యాంటా(31), అబిగలి అడొనిస్(30)గా పోలీసులు గుర్తించారు.ఢిల్లీ నుంచి బయల్దేరిన ఈ ఇద్దరు మహిళలను బెంగళూరు విమానాశ్రయానికి చేరుకోగానే అరెస్ట్ చేశారు. వాళ్ల ట్రాలీ బ్యాగుల్లో %వీణహీూ% మాదక ద్రవ్యాన్ని పోలీసులు గుర్తించారు. మంగళూరు పోలీస్ కమిషనర్ అనుపమ్ అగర్వాల్ ఈ అరెస్ట్?కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆ ఇద్దరు యువతుల వద్ద నుంచి భారీ మొత్తంలో డ్రగ్స్ తో పాటు 4 మొబైల్ ఫోన్లను, పాస్ పోర్ట్ లను, 18 వేల ఇండియన్ కరెన్సీని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ ఇద్దరు మహిళలు ఢిల్లీలో ఉంటూ %వీణహీూ% మాదక ద్రవ్యాన్ని ఇండియాలో వివిధ నగరాల్లో గుట్టుచప్పుడు కాకుండా సప్లై చేస్తున్నట్లు పోలీసులు తేల్చారు. డ్రగ్స్ ను కస్టమర్లకు చేరవేయడానికి ఈ ఇద్దరు యువతులు విమాన ప్రయాణాలను ఎంచుకోవడం కొసమెరుపు. గత ఏడాది కాలంలో ఢిల్లీ నుంచి ముంబైకి 37 ట్రిప్పులు, బెంగళూరుకు 22 ట్రిప్పులు విమానాల్లో ఈ ఇద్దరు మహిళలు తిరిగి డ్రగ్స్ సప్లై చేసినట్లు విచారణలో తేలింది. ఫ్యాంటా అనే యువతి 2020లో బిజినెస్ వీసాపై ఇండియాకు వచ్చింది. అడొనిస్ అనే యువతి 2016 నుంచి ఇండియాలోనే ఉంటోంది. గత రెండేళ్లుగా ఈ ఇద్దరూ డ్రగ్స్ రాకెట్ ను నడిపిస్తున్నట్లు మంగళూరు సీపీ అనుపమ్ అగర్వాల్ చెప్పారు.

## ఎమ్మెల్సీ విజయశాంతికి.. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అభినందనలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎమ్మెల్సీగా ఎన్నికైన విజయశాంతికి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా విజయశాంతి ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అయిన ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు 3 ప్రధాన పార్టీల నుంచి ఒక్కో సీటుకు ఒక్కో నామినేషన్ దాఖలు కాగా.. ముగ్గురు ఇండిపెండెంట్లు నామినేషన్ ఫైల్?చేశారు. అయితే, ఇండిపెండెంట్ల నామిషన్లు నిబంధనలకు లోబడి లేకపోవడంతో ప్రధాన పార్టీలకు చెందిన ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గమనార్హం. అందులో విజయశాంతి ఒకరు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ గెలుపు కోసం చురుకుగా పనిచేసిన విజయశాంతి ట్వీట్లతో ప్రతిపక్షాలకు చురకలంటిస్తూ రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ప్రజల్లో తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. రాష్ట్ర నేతలకు సంబంధం లేకుండా నేరుగా ఏఐసీసీ చీఫ్?మల్లికార్జున ఖర్గేనే చొరవ తీసుకొని విజయశాంతి పేరును ఖరారు చేశారు. 2005లో తల్లి తెలంగాణ పార్టీని స్థాపించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విజయశాంతి పోరాటం చేశారు. ఆ తర్వాత తన పార్టీని టీఆర్ఎస్?లో విలీనం చేశారు. మెదక్ ఎంపీగా గెలిచి.. తెలంగాణ కోసం తన గొంతును వినిపించారు.

2014లో ఫిబ్రవరిలో కాంగ్రెస్?లో చేరారు. 2020 డిసెంబర్?లో కాంగ్రెస్?కు రాజీనామా చేసి.. బీజేపీలో చేరారు. అనంతరం 2023 నవంబర్?లో బీజేపీకి గుడ్ బై చెప్పి మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఆమె మళ్లీ కాంగ్రెస్?లో చేరారు. ఆ సమయంలో ఖర్గే నుంచి విజయశాంతికి స్పష్టమైన హామీ ఉన్నట్లు ప్రచారంలో జరిగింది. దీంతో విజయశాంతిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడంలో ఖర్గేనే కీలకంగా వ్యవహరించారని పీసీసీ వర్గాలు చెప్పుకొచ్చాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్?పర్సన్?గా విజయశాంతి పనిచేశారు.

## ప్రభుత్వం ఇచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి..ఆదర్శ సేవా సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలను ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో నడుచుకోవాలి.. పిల్లలకూ నేర్పించాలి.. అప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. విద్య ప్రాముఖ్యత గురించి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..విద్యతో విజ్ఞానం, ధైర్యం వస్తుంది. విద్యతో ఉన్నతస్థాయికి చేరుకోవచ్చు.. ఆర్థికంగా వెనకబడి ఉన్నా.. అంబేద్కర్ 23 డిగ్రీలు సాధించారు.. అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన బాటలో నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకోసం ఎన్నో అవకాశాలు కల్పిస్తోంది.. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హైదరాబాద్ మింట్ కాంపౌండ్ అంబేద్కర్ స్ఫూర్తి భవన్?లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, సరోజావివేక్ వెంకట్ స్వామి హాజరయ్యారు. ఆదర్శ సేవా సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను ఎమ్మెల్యే వివేక్, సరోజ దంపతులు సన్మానించారు.

## హెూలీ తర్వాత చర్మంపై దురద, ర్యాషెస్ వచ్చాయా.. ఈ చిట్కాలు ట్రై చేయండి...



హైదరాబాద్ పెన్ పవర్: హెూలీ పండుగ రోజు చిన్న, పెద్ద తేడా లేకుండా అందరు రంగులు చల్లుకొని సెలెబ్రేట్ చేసుకున్నారు. న్యాచరల్ కలర్స్ తో సెలెబ్రేట్ చేసుకున్నోళ్ళు మరుసటిరోజు నుంచి ఎటువంటి ఇబ్బంది లేకుండా తమ రొటీన్ లైఫ్ స్టార్ట్ చేశారు. అయితే.. కెమికల్స్ కలిసిన ఆర్టిఫిషియల్ కలర్స్ తో హెూలీ సెలెబ్రేట్ చేసుకున్నోళ్ళే ఎక్కువ మంది ఉన్నారు. హెూలీ మరుసటిరోజు నుంచి చాలామంది చర్మం మీద ర్యాషెస్ తో, దురదతో ఇబ్బంది పడుతున్నారు.దీనికి కారణం కలర్స్ లో కలిసిన కెమికల్స్. ఈ ర్యాషెస్ తగ్గాలంటే కచ్చితంగా డాక్టర్ ని కలిసి మందులు తీసుకోవాల్సిందే. అయితే.. డాక్టర్ ని కలిసే బదులు చిన్న చిన్న రెమిడీస్ ట్రై చేస్తే ఇంట్లో ఉండే ర్యాషెస్, దురద నుంచి ఉపశమనం పొందొచ్చు.

**పసుపు, పాలతో చర్మాన్ని క్లీన్ చేయండి:**
కెమికల్స్ తో తయారు చేసిన కలర్స్ వాటర్ తో ఎంత క్లీన్ చేసినా పోవు.. పైగా వాటివల్ల చర్మంపై ర్యాషెస్ కూడా వస్తాయి. ఈ కలర్స్ క్లీన్ అయ్యి ర్యాషెస్ నుండి ఉపశమనం పొందాలంటే చర్మాన్ని పాలు, పసుపు, శనగపిండితో క్లీన్ చేస్తే కలర్స్ క్లీన్ అయ్యి ర్యాషెస్, దురద నుంచి ఉపశమనం పొందొచ్చు.

**మాయిశ్చరైజర్ వాడండి:**
హెూలీ రంగుల వల్ల చర్మంపై వచ్చిన ర్యాషెస్, దురద తగ్గాలంటే మాయిశ్చరైజర్ వాడాలి. మాయిశ్చరైజర్ వాడటం వల్ల చర్మంపై తేమ పోకుండా.. స్కిన్ హెల్దీగా ఉంటుంది.

**అలోవెరా జెల్ బాగా పనిచేస్తుంది:**
సింథటిక్ కలర్స్ వల్ల చర్మంపై వచ్చిన ర్యాషెస్, దురద తగ్గాలంటే అలోవెరా జెల్, తేనె వాడితే మంచిది. వీటి వల్ల స్కిన్ రీహైడ్రేట్ అయ్యి హెల్దీగా ఉంటుంది.

**కొద్దిరోజులు మేకప్ కి దూరంగా ఉండాలి:**
సింథటిక్ కలర్స్ వల్ల ఎఫెక్ట్ అయిన చర్మం కోలుకోవాలంటే.. కొద్దిరోజులు మేకప్ కి దూరంగా ఉండాలని నిపుణులు సలహా. మేకప్ వల్ల చర్మంపై ర్యాషెస్ ఇంకా పెరిగే ఛాన్స్ ఉంది కాబట్టి కొద్దిరోజులు మేకప్ వాడకుండా ఉంటే మంచిది. ఎక్కువగా బయట తిరగకుండా.. నీళ్లు ఎక్కువ తాగితే స్కిన్ రీహైడ్రేట్ అవుతుంది.

**సీటీఎం టెక్నిక్ ఫాలో అవ్వండి:**
సీటీఎం అంటే క్లెన్సింగ్, టోనింగ్, మాయిశ్చరైజింగ్.. చర్మాన్ని రెగ్యులర్ గా రోజ్ వాటర్, మిల్క్ తో క్లీన్ చేయడం, ప్రతిరోజూ టోనింగ్, మాయిశ్చరైజింగ్ చేయడం వల్ల ర్యాషెస్ నుండి స్కిన్ ని కాపాడుకోవచ్చు.

## గ్లోబల్ లీడర్ ఇండియా.. ప్రపంచ ఆరోగ్యం, వ్యవసాయాన్ని మార్చింది: బిల్ గేట్స్

హైదరాబాద్ పెన్ పవర్:మైక్రోసాఫ్ట్ కోఫౌండర్ బిల్ గేట్స్ ఇండియాను పొగడ్తలతో ముంచెత్తారు.ప్రపంచ ఆరోగ్యం, వ్యవసాయ రంగాల అభివృద్ధిలో భారత్ ప్రభావాన్ని హైలైట్ చేశారు.ప్రపంచం ఎదుర్కొంటున్న పలు సవాళ్లను పరిష్కరించే సామర్థ్యం, భారతదేశం సాధించిన పురోగతిని గుర్తు చేశారు బిల్ గేట్స్.మూడోసారి భారత్ కు రానున్న బిల్ గేట్స్.. గత దశాబ్దాలుగా దేశం సాధించిన విజయాలను లింక్డ్ ఇన్ సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. భారత్ తో బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ కు ఉన్న అనుబంధం, భాగస్వామ్యాన్ని చెపుతూ పోస్ట్ చేశారు. గత రెండు దశాబ్దాలుగా బిల్ గేట్స్ ఫౌండేషన్ , భారత ప్రభుత్వం, పరిశోధకులు, వ్యవస్థాపకులతో కలిసి ఎన్నో విజయాలు సాధించేందుకు కృషి చేసిందన్నారు. ప్రజారోగ్యంలో భారత్ సాధించిన విజయాలను ప్రశంసించారు బిల్ గేట్స్. ముఖ్యంగా పోలియో నివారణలో భారత్ గొప్ప విజయం సాధించిందన్నారు.

# రోడ్లపై విచ్చలవిడిగా పశువులు..బిడ్డతో నడుచుకుంటూ వెళ్తున్న మహిళపై ఆవు దాడి..తీవ్రగాయాలు



హైదరాబాద్ పెన్ పవర్:చెన్నై పట్టణంలో పశువులు హల్?చల్ చేస్తున్నాయి. హైదరాబాద్ లో వీధుల్లో కుక్కల బెడద ఎట్లుందో చెన్నైలో పశువులు సమస్య అలా వుంది. ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై తిరుగుతూ ప్రజలను కుమ్మేస్తున్నాయి. ఏడాది కాలంలో చెన్నై పట్టణంలో పశువుల దాడిలో ప్రజలు గాయపడిన ఘటనలు చాలా ఉన్నాయి. తాజాగా శుక్రవారం (మార్చి14) రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న తల్లీకూతుళ్లను ఆవు దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన ఘటన వెలుగులోకి వచ్చింది. చెన్నైలోని కొరట్టూరులో కూతురితో నడుచుకుంటూ వెళుతుండగా మహిళపై ఆవు దాడి చేసింది. ఊహించని ఈ ఘటనలో మహిళ తీవ్రంగా గాయపడింది. ఈ సంఘటన చెన్నై అంతటా జరుగుతున్న వరస పశువుల దాడులను హైలైట్ చేస్తుంది. గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ (జీసిసి) అధికారులు ఆ జంతువును స్వాధీనం చేసుకున్నారు. ఆ మహిళ కుమార్తె గాయపడకుండా తప్పించుకుంది. ఈఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డయ్యాయి. మహిళ తన కూతురితో కలిసి దుకాణానికి వెళ్తుండగా ఆవు దాడి చేసినట్లు సీసీటీవీ ఫుటేజీలో కనిపిస్తోంది. రోడ్డుపై ఆవును గమనించిన మహిళ రోడ్డు దాటినప్పటికీ అటువైపు వెళ్లిన ఆవు.. తల్లీకూతురిపై దాడి చేసింది. ఆవు మహిళను గోడకేసి బలంగా కొట్టింది. అటువైపునుంచి వెళ్తున్న ఆటో డ్రైవర్, స్థానికులు గమనించి ఆవును తరిమేసేందుకు ప్రయత్నించారు. కొద్దిసేపటి తర్వాత ఆవు పారిపోయింది. గాయపడ్డ మహిళను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.చెన్నైలో ఇలాంటి ఘటనలు కొత్తకాదు.. గతంలో కూడా జరిగాయి. జనవరిలో కుంద్రత్తూర్ సమీపంలోని కలట్టిపెట్టైలో 52 ఏళ్ల మహిళ బైక్ పైనుంచి పడి మృతిచెందింది. రోడ్డుపై అడ్డుగా వచ్చి ఆవును తప్పించబోయి ఆమె కొడుకు బైక్ సడన్ బ్రేక్ వేయడంతో ఆమె కిందపడి చనిపోయింది. 2024 అక్టోబర్లో కొరుక్కుపేటలో చెత్త వేయడానికి వెళ్లినప్పుడు ఆవు దాడి చేయడంతో 60 ఏళ్ల వ్యక్తి కాలు విరిగింది.ఇక ఈ ఘటనతో చెన్నై లో పశువుల బెడదపై అధికారులు దృష్టి సారించారు. ఆవు యజమానిని గుర్తించడానికి పోలీసులు విచారణ చేపట్టారు. ఈ సంఘటన చెన్నైలో విచ్చలవిడిగా తిరుగుతున్న పశువుల సమస్యను హైలైట్ చేసింది.

# 9 నెలలు అంతరిక్షంలో చిక్కుకుపోతే.. సునీతా విలియమ్స్‌కు ఇచ్చే.. అదనపు జీతం మరీ ఇంత తక్కువనా..?



హైదరాబాద్ పెన్ పవర్:ఎనిమిది రోజుల మిషన్ కోసమని అంతరిక్షానికి వెళ్లిన భారత సంతతి అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్, అమెరికన్ ఆస్ట్రోనాట్ బ్యారీ విల్ మోర్? 9 నెలల తర్వాత భూమి మీద అడుగుపెట్టబోతున్నారు. ఈ క్రమంలో.. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లో 9 నెలలు అదనంగా ఉన్నందుకు ఈ ఇద్దరికీ అదనపు వేతనంగా నాసా ఎంత చెల్లిస్తుందనే ఆసక్తికర చర్చ మొదలైంది. విలియమ్స్, విల్ మోర్ నాసాలో జీఎస్%-%15 కేటగిరీ ఫెడరల్ ఎంప్లాయిస్.
ఈ ఇద్దరి జీతం సంవత్సరానికి సుమారు కోటీ 8 వేల నుంచి కోటీ 41 లక్షల వరకూ ఉంటుంది. ఈ లెక్కన.. ఈ తొమ్మిది నెలలు ఐఎస్?ఎస్?లో ఉన్నందుకు నాసా ఈ ఇద్దరికీ 81 లక్షల నుంచి కోటీ 5 లక్షల దాకా చెల్లించాలి. సునీతా విలియమ్స్?కు, విల్ మోర్?కు మంచి అమౌంటే ముడుతుందిగా.. ఇంకేం అని.. అనుకుంటే పొరపాటే. వాస్తవానికి నాసా షెడ్యూల్ ప్రకారం.. ఈ మిషన్ వ్యవధి ఎనిమిది రోజులే. కానీ స్టార్ లైనర్?లో సాంకేతిక సమస్యల కారణంగా తొమ్మిది నెలలుగా సునీతా విలియమ్స్, విల్ మోర్ అక్కడే చిక్కుకుపోయారు.
ఓవర్ టైం ఉన్నందుకు నాసా అదనంగా ఏం చెల్లించకపోగా రోజుకు 4 డాలర్లు మాత్రమే ఈ తొమ్మిది నెలల కాలానికి సునీతా విలియమ్స్, విల్ మోర్?కు చెల్లించనుంది. అంటే.. రోజుకు కేవలం 347 రూపాయలు మాత్రమే. ఈ విషయాన్ని స్వయంగా నాసా రిటైర్డ్ ఆస్ట్రోనాట్ క్యాడీ కోల్?మెన్ చెప్పారు. సునీతా విలియమ్స్, విల్ మోర్ 8 రోజులకు బదులుగా ఉన్న ఈ 287 రోజుల కాలానికి వారికి దక్కేది కేవలం 1,148 డాలర్లు మాత్రమే. మన కరెన్సీలో 99 వేల 816 రూపాయలు. లక్ష రూపాయలు కూడా ఈ ఇద్దరూ పొందలేని పరిస్థితి. ఈ ఇద్దరూ భూమిపైకి వచ్చాక ఒక డిన్నర్ పార్టీ ఇచ్చినా ఈ లక్ష రూపాయలు హాంఫట్ అయిపోతాయి. ఇదీ సంగతి.జూన్ 5, 2024న అమెరికన్ ఆస్ట్రోనాట్ బ్యారీ విల్ మోర్‌తో కలిసి బోయింగ్ స్టార్ లైనర్ స్పేస్ క్రాఫ్ట్‌లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)కు వెళ్లిన సునీతా విలియమ్స్.. జూన్ 14, 2024న తిరిగి రావాల్సి ఉంది. కానీ స్టార్ లైనర్?లో సాంకేతిక సమస్యల కారణంగా ఆమె, విల్ మోర్ అక్కడే చిక్కుకుపోయారు.

**ఇంతకూ ఏం జరిగింది?**
అంతరిక్షానికి ఆస్ట్రోనాట్లను తీసుకెళ్లేందుకు బోయింగ్ కంపెనీ తయారుచేసిన స్టార్ లైనర్ స్పేస్ క్రాఫ్ట్?ను ప్రయోగాత్మకంగా పరీక్షించేందుకు జూన్ 5, 2024న నాసా మిషన్ చేపట్టింది. ఇందులో మిషన్ కమాండర్?గా బ్యారీ విల్ మోర్, పైలట్?గా సునీతా విలియమ్స్ స్పేస్?కు వెళ్లారు. మిషన్ ప్రారంభానికి ముందు కూడా సాంకేతిక సమస్యలత ో ఈ ప్రయోగం పలుమార్లు వాయిదా పడింది. చివరకు జూన్ 5, 2024న మిషన్ స్టార్ట్ అయింది. స్టార్ లైనర్ స్పేస్ క్రాఫ్ట్‌ను అట్లాస్ రాకెట్ విజయవంతంగా అంతరిక్షానికి చేర్చింది. స్పేస్ క్రాఫ్ట్ ఐఎస్ఎస్?తో అనుసంధానమైంది. కానీ స్టార్ లైనర్?లో ఉన్న 28 థ్రస్టర్లలో 5 థ్రస్టర్లు ఫెయిల్ కావడం, హీలియం గ్యాస్ లీక్ అవుతుండటంతో జూన్ 14 చేపట్టాల్సిన రీఎంట్రీ మిషన్ వాయిదా పడింది. 9 నెలలు సునీతా విలియమ్స్, విల్ మోర్ అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. మార్చి 16, 2025న ఉదయం 9 గంటల 37 నిమిషాలకు నాసా స్పేస్ ఎక్స్ క్రూ 10 మిషన్ విజయవంతంగా ఐఎస్ఎస్?తో అనుసంధానం కావడంతో సునీతా విలియమ్స్, బ్యారీ విల్ మోర్ భూమి మీదకు వచ్చేందుకు లైన్ క్లియర్ అయ్యింది.